

## ఉపాధ్యాయులు నైపుణ్యాలను కలిగి ఉండాలి

-శిక్షణలు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతాయి
-అధునాతన బోధన ఉపాధ్యాయుల లక్షణంగా ఉండాలి
-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

4 లో..


# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

## వరంగల్

శుక్రవారం 16-05-2025 పేజీలు : 7


# అంగరంగా వైభవంగా ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు

- త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు
- పుష్కరాల లో పుణ్య స్నానం చేస్తే పుణ్యం లభిస్తుంది
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 15 (ప్రజాజ్యోతి)ః గురువారం సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం విచ్చేసిన రాష్ట ముఖ్యమంత్రి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు. అనతరం 17 అడుగుల ఏక శిలా సరస్వతి మాతా విగ్రహాన్ని ఆవిష్కరించారు. సరస్వతి ఘాట్ ను ప్రజలకు అంకితం చేశారు. తదుపరి పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శుభానందదేవిని, ప్రౌడ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనతరం సరస్వతి ఘాట్ లో పుష్కరాలపై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా హయంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో అయినా నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందిలని,మంథని నియోజకవర్గానికి పెద్ద చరిత్ర ఉన్నదని తెలిపారు.

మిగతా 7లో...





# ఖబర్దార్ జగ్గారెడ్డి



- ఈటల రాజేందర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం
- అందాల పోటీలో పాల్గొంటున్న వారి పర్యటన కోసం చిరు వ్యాపార సముదాయాలను కూల్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెబుతాం
- బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

2 లో..

### పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు

# మంజూరుకు సీఎం హామి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి మే 15 ప్రజాజ్యోతిః

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. రూ. 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

2 లో..

# ప్రజాధనం వృథా చేస్తున్న పాలకులు

**- కొద్దిపాటి దురానికి సైతం హెలికాప్టర్లు వాడుతున్న మంత్రులు**

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి**



**వరంగల్ సిటీ, మే15(ప్రజాజ్యోతి):**ప్రజాధనానికి రక్షణగా ఉండాల్సిన పాలకులు నేడు భక్షకులుగా మారి తెలంగాణ రాష్ట్ర ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. బుధవారం మీడియా ప్రతినిధులతో తన కార్యాలయంలో రాజనాల మాట్లాడుతూ ఒకపక్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతుంటే మరోపక్క తెలంగాణ మంత్రులు కొద్దిపాటి దూరానికి సైతం హెలికాప్టర్లను వాడుతూ కోట్ల రూపాయలు వృథా చేస్తున్నారు. ముఖ్యమంత్రికి బిజీ షెడ్యూల్ ఉండడం వల్ల హెలికాప్టర్ లేదా ప్రత్యేక విమాన ప్రయాణాలు చేస్తుంటారు. కానీ హైదరాబాద్ కు 100 నుంచి 150 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి సైతం కొందరు మంత్రులు హెలికాప్టర్లను వాడుతూ ప్రజాధనాన్ని వృదా చేస్తున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ సిఎం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వైయస్సార్ తప్ప అందరు మంత్రులు రోడ్డు లేదా రైలు మార్గంలో ప్రయాణించేవాళ్లని గుర్తు చేశారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఎప్పుడూ రైలు లేదా రోడ్డు మార్గంలో ప్రయాణం చేసి ప్రజల సమస్యలు పరిష్కరించే వారు, అలాగే సామాన్య ప్రజలతో సమానం అనే భావన కలిగించేవారు. కానీ తెలంగాణ ఏర్పడ్డాక గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం పాలకులు విచ్చల విడిగా ప్రజల సొమ్ముని తమ ఇష్టానికి వాడుకున్నారు. పాలకులు ఎప్పుడు ప్రజలకు జవాబు దారీగా ఉండాలే తప్ప తమ ఇష్టానికి పనిచేయకూడదని అన్నారు. ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులను దుర్వినియోగం చేయవద్దని రాజనాల శ్రీహరి కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా పార్టీ పై ఉన్న అభిమానంతో మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావాలని, మళ్ళీ రేవంత్ రెడ్డి యే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## నా అనుకున్నవాళ్ళను కాపాడుకుంటా

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**కొడకండ్ల రూరల్, మే 15(ప్రజా జ్యోతి):** మండలంలోని మొండ్రాయి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాలేపు నాగయ్య సతీమణి ఊర్మిళ కి వరంగల్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో కిడ్నీ శస్త్ర చికిత్స జరగగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం వారి ఇంటి వెళ్లి ఊర్మిళ ను పరామర్శించి , కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గోన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ




**కోడకండ్ల రూరల్, మే 15(ప్రజా జ్యోతి):** కొడకండ్ల మండలం రమేశ్వరం తండాకు చెందిన మాజీ సర్పంచ్ లాలు నాయిక్ తల్లీ మాలోత్ ఝూంకి ఇటీవల అనారోగ్యం తో మరణించగా గురువారం ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబలను పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ జగ్గారెడ్డి

**- ఈటల రాజేందర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం**

**- అందాల పోటీలో పాల్గొంటున్న వారి పర్యటన కోసం చిరు వ్యాపార సముదాయాలను కూల్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెబుతాం : బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ సిటీ, మే 15(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పై జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈటల రాజేందర్ అనే వ్యక్తి ప్రజల చేత 7 సార్లు ఎన్నుకోబడి జనం మెచ్చిన నాయకుడిగా నిలిచాడు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని అక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే ఆ యొక్క ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక జగ్గారెడ్డి అనేటోడు పదవి కోసం విచ్చలవిడిగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు. జగ్గారెడ్డి నీకు ఏమైనా బుద్ధి ఉందా టి పి సి సి పదవి కోసం రేవంత్ రెడ్డి ని ఎన్ని మాటలు అన్నావో నీకు గుర్తుందా, అదే ఇప్పుడు పదవి కోసం రేవంత్ రెడ్డి మెప్పుకోసం ఇలాంటి వ్యాఖ్యలు మా నాయకుడి మీద చేస్తే నిన్ను బయట కూడా తిరుగనీయకుండా చేస్తారు మా భారతీయ జనతా పార్టీ సైనికులు. ఖబర్దార్ జగ్గారెడ్డి అని హెచ్చరించారు. మరోపక్క దేశమంతా యుద్ధం వైపు చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి మణుల కోసం ఏర్పాట్లు చేస్తున్నది. కానీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేస్తూ వారి పొట్ట గొడుతూ వారి ఉపాధిని సర్వనాశనం చేస్తున్నది. ఈ కాంగ్రెస్ పార్టీ వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇలాంటి పనులను ప్రోత్సహించరాదు. మరియు స్థానిక మంత్రి పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఏ మంత్రం చలనం లేకుండా నియోజకవర్గంలో పట్టించుకోకుండా మంత్రి పదవిని, పోలీస్ బలగాలని ఉపయోగించుకుంటూ వారి సొంత పనులకు వాడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు కొరబోయిన రాజ యాదవ్, మంద ఐలయ్య, నరహరి వేణుగోపాల్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, కాళి ప్రసాద్, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, మల్లాడి తిరుపతి రెడ్డి, అల్లం నాగరాజు, తాబేటి వెంకట్ గౌడ్ తదితర బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు

# మంజూరు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామి

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**రాయపర్తి మే 15 ప్రజాజ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. రూ. 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరిపై సానుకూల నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నీముఖ్యమంత్రి ఆప్యాయంగా అడుగుతూ, మీరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం సంక్షేమ పథకాల అమలు కోసం చాలాబాగా కృషి చేస్తున్నారు., వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సూచించారు.ప్రతిసారీ సమయం దొరికినప్పుడల్లా ముఖ్యమంత్రిని మరియు మంత్రులను కలిసే యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారు అన్నారు. ప్రజల అవసరాలను ప్రభుత్వానికి చేరవేసి, పాలకుర్తికి మెరుగైన మౌలిక సదుపాయాలు తీసుకురావడంలో వారి కృషి అభినందనీయం అని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

# కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో ఘనంగా మంజుల జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి, మే 15 ప్రజా జ్యోతిః**
తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల పుట్టినరోజు సందర్భంగా భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు ప్రసిద్ధ కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిదురాల స్వరూప ఆధ్వర్యంలో పొన్న%శీ% మంజుల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి మంజులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పొన్నం మంజుల దంపతుల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ, మంజుల సామాజిక సేవలో నిరంతరంగా క్రియాశీలకంగా పాల్గొంటూ, మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు బొక్కల స్రవంతి, సుహాసిని, శారద, విజయ రెడ్డి, మైసమ్మ , మంజుల , అన్నపూర్ణ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**- దాతృత్వం సాటుకున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు**



**వెంకటాపురం,మే15 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో గత మూడురోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఇంటితో పాటు సర్వం కోల్పోయిన బంద లక్ష్మి కుటుంబానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయంగా రూ. 5,000,25 కేజీల రైస్ బ్యాగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్,కొక్కురి రాజు,మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్,బంద రాములు,పొనగంటి కృష్ణారావు,కుంట రఘుబాబు,పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు,గుండారపు కృష్ణ,మంచర్ల సాంబం,కుంట సందీప్,కుంట సంపత్, ఎక్కిపోయిన సాయికిరణ్,దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల రమేష్,బట్ట పురుషోత్తం,బట్ట చిరంజీవి,మాసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలి బూడిద కట్టుబట్టలతో మిగిలిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులకు పలువురు అభినందనలు తెలిపారు.

# రూప్ల నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి న

**మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



**రాయపర్తి ,మే 15, ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జెతురం తండా గ్రామంలో గురువాంబీఆర్ఎస్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు గుగులోత్ రూప్ల నాయక్ కాలుకు ఇటీవల శస్త్ర చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటివద్ద పరామర్శించి శస్త్ర చికిత్స కు గల కారణాలను అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని కల్పించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, చందు రామ్, లేతకుల రంగారెడ్డి,నాయకులు,స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి రెసులో యువ నాయకుడు సల్మాన్



కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత మండల ఎన్నికలు నేడు కొత్తగూడ మండల కేంద్రం లో నిర్వహించిన పార్టీ జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి లకు పలువురు మండల నాయకులు మండల అధ్యక్ష పదవికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమం లొ యువ నాయకుడు సల్మాన్ పాషా బ్లాక్ అధ్యక్షుని రెసులో వుండి నామినేషన్ పత్రాన్ని అందజేశారు. సల్మాన్ 2004 నుండి 2008 వరకు ఉమ్మడి కొత్తగూడ మండలానికి ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడిగా పనిచేసినట్లు, 2009 నుండి 2012 వరకు యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎన్నికైనట్లు ,మరియు 2014 నుండి 2016 వరకు యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడిగా పని చేసి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసినట్లు గా ....మారిన రాజకీయ పరిణామాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ కి అనుబంధగానే ఉంటూ పార్టీ లో క్రియాశీలం గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీ కి విదేయుడి గా ఉంటూఒక జర్నలిస్ట్ యూనియన్ కు అధ్యక్షుడిగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా తన నామినేషన్ ను పార్టీ పరిగణనలోకి తీసుకుని,అవకాశం కల్పిస్తే ఎల్లపుడూ పార్టీ అభివృద్ధికి మండలంలోని పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పార్టీ అధిష్టానం సూచనల మేరకు పార్టీ కోసం ప్రజల కోసం పార్టీ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, సుంకరబోయిన మొగిలియాదవ్,ప్రధాన కార్యదర్శి బిట్ల శీను, జిల్లా నాయకులు రూప్సింగ్ లావణ్య వెంకన్న , ముడిక సంతోష్, రాజేశ్వర్,ఉపేంద్ర చారి, గుంటుక శ్రీను ప్రశాంత్, రంజిత్ సినియర్ నాయకులు అందరు పాల్గొన్నారు.

# పంటచేలల్లో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

**వెంకటాపురం,మే15 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం మరికాల గ్రామపంచాయితీలోని పాత దానవాయిపేట చెరువు ముందు శ్యామ సుబ్బారావు మిర్చి వ్యవసాయ క్షేత్రం నుండి,బాలసాని శ్రీను చేను వరకు వెళ్లే మోటర్ లైన్ విద్యుత్ తీగలు నేలకు అతి సమీపంగా జారి ఉండడంతో రైతులు కర్రలతో పైకి లేపికట్టి చేలల్లో భయం,భయంగా వ్యవసాయ పనులు చేసుకునే పరిస్థితి ఉంది. గాలి దుమారాలకు కరెంటు తీగలు తెగిపడితే మనుషులకు,పశువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ సమస్యపై విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని చుట్టుపక్కల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరగకముందే విద్యుత్ అధికారులు స్పందించి కిందకు జారిన విద్యుత్ వైర్లను సరిచేసి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు.



# మృతిని కుటుంబానికి పరామర్శ



**వర్ధన్నపేట, మే 15. (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం దివిటిపేల్లి గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త కూనూర్ రాజు అనారోగ్యంతో చనిపోగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,గ్రామ సర్పంచ్ బుంగ ప్రవీణ్ లత, గ్రామ ఇంచార్జ్ సిలివేరు కుమారస్వామి, గ్రామ ప్రధాన కార్యదర్శి కందిక సారయ్య, సీనియర్ నాయకులు పిట్టల రాజు, కూనూర్ జగన్, రాజ గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన పొన్నం బిక్షపతి గౌడ్

**బహుజనుల రాజకీయ చైతన్యాన్నిఅడ్డుకోలేరు**



**టేకుమట్ల మే 15 ప్రజాజ్యోతి న్యూస్ః**
జయశంకర్ జిల్లాలో కాలేశ్వరంలో సరస్వతి పుష్కరాల కు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా ముందస్తు అక్రమ అరెస్టులను చేయడం సిగ్గుచేటు అని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి,జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్ అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య,వైద్యం,ఆరోగ్యం ప్రజల యొక్క కనీస అవసరాలను మర్చిపోయి అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలను రైతన్నలను ఆదుకోవడానికి సమయం లేని సీఎం రేవంత్ రెడ్డి కి ప్రపంచ అందగత్తెల కోసం సమయం ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని ఆన్నారు. సరస్వతి పుష్కరాలకు కోట్ల రూపాయలతో అగ మేఘాల మీద పుష్కరాలు నిర్వహిస్తూ భక్తులకు సౌకర్యాలకు పూర్తిస్థాయిలో నిర్మాణాలు కాకపోగా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.

# పోచమ్మ గుడి నిర్మాన,విగ్రదాత దంపతులను సన్మానించిన సిరికొండ

**టేకుమట్ల మే 15 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి. అనంతరం వారు మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో పాడిపం టలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మధుసూదనాచారి ని సన్మానించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణం విగ్రహాలు బాగున్నాయని మధుసూదనచారి ప్రశంసించంగా,గుడి నిర్మాణం మరియు విగ్రహదాత ఒక్కరే అని గ్రామస్తులు తెలపడంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ,గ్రామంలో పోచమ్మ తల్లి గుడి ఉండాలనే




సంకల్పంతో తన సొంత ఖర్చులతో గుడి నిర్మించడమే కాకుండా విగ్రహ దాత అంకల్ల వనిత స్వామి దంపతులకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. మీ జన్మ చాలా ధన్యమని మీ దంపతులను గ్రామంలో అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరళ్ల రామకృష్ణగౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు అన్నవేని రమేష్,నేరెళ్ల శ్రీనివాస్, యువజన నాయకులు జక్కుల కిరణ్, సాగర్,చింతల రమేష్,రాజిరెడ్డి, బిక్షపతి,ప్రభాకర్ రావు, శంకర్, మొండయ్య, చరణ్,సునీల్, రాజయ్య,పున్నం, కుమారు, రాజేందర్, రమేష్,తిరుపతి,సాదా మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేసే పాత్రికేయుల సమస్యలకే దిక్కులేదు

**- ఇక పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ప్రజా సమస్యలు ఎం పట్టించుకుంటారు..**

**- పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి నాగుల రాజు**

**పర్వతగిరి, మే 15 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల ప్రజా సమస్యలపై నేను ప్రచురించిన వార్త కథనాన్ని వాట్సప్ గ్రూప్లో పోస్ట్ చేసి ఎస్సీ కులస్తుడు అనే ఉద్దేశంతో వాడు వీడు అంటు సంబోధిస్తూ నన్ను దూషించిన వారిపై చట్టపరమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోగలరని, ఏప్రిల్ 26వ తేది శనివారం రోజున పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ప్రవీణ్ కి పిర్యాదును అందించాను. నాటినుండి నేటి వరకు దాదాపు 20 రోజులు కావచ్చిన, ఫిర్యాదు చేసిన రిసిప్ట్ కూడా ఇవ్వకుండా కాలం గడుపుతున్నారు. ఫిర్యాదు చేసిన నేనే నాటి నుండి నేటి వరకు 15 సార్లు పోలీస్ స్టేషన్కు వెళ్లి సమస్య గురించి అడిగితే ఇప్పుడే వాళ్ళని పిలిపిస్తా రేపు పిలిపిస్తా అంటూ పట్టించుకోవడం లేదు. చరవాణి ద్వారా ఎస్సై, సీఐ కి వాట్సాప్ లో నన్ను తిట్టినటువంటి రికార్డులు నేను ప్రచురించిన వార్త



కథనాన్ని పంపించాను. పలుమార్లు నేను నాతోటి పాత్రికేయులు చెరవాని ద్వారా కూడా సమస్య విషయమై ఎస్ ఐ, సిఐ లకు గుర్తుచేసిన కూడా పట్టించుకోకుండా, సమస్యను పక్కదోవ పట్టిస్తూ వస్తున్నారు. ఇప్పటికైనా పర్వతగిరి పోలీస్ స్టేషన్ పై వరంగల్ సి పి దృష్టి సారించి ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించుకున్నటువంటి అధికారులను ప్రజా సమస్యల పై పని చేసే విదంగా చర్యలు చేపట్టాలని వేడుకున్నారు.

# ఉపాధ్యాయులు నైపుణ్యాలను కలిగి ఉండాలి

**-శిక్షణలు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతాయి.**

**-అధునాతన బోధన ఉపాధ్యాయుల లక్షణంగా ఉండాలి -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 15, ప్రజా జ్యోతి:** హనుమకొండ జిల్లాలో జరుగుతున్నటు వంటి ఉపాధ్యాయుల శిక్షణలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం రోజు సందర్శించి ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. శిక్షణలు ఏ విధంగా జరుగుతున్నాయో జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు.



అనంతరం శిక్షణ పొందుతున్న వివిధ సబ్జెక్టులలో శిక్షణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుల సమావేశపు హాలులలోకి ప్రవేశించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. శిక్షణలు ఎలా ఉన్నాయి? ఇంకా ఏమైనా నూతన పద్ధతులు , నూతన విషయాల పట్ల శిక్షణ అవసరము ఉందా అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ అధునాతన బోధన పద్ధతులతో పాటు, 21వ శతాబ్దపు బోధన మెలకువలను కలిగి ఉండాలని, దానికోసము శిక్షణలు అవసరమని ఆమె తెలిపారు. ప్రభుత్వము బైలింగ్వల్ ద్విభాష పాఠ్యపుస్తకాలను అందిస్తుందని, వాటి యొక్క అవసరము ఎలా ఉందని , వాటి ఉపయోగం ఎలా ఉందని ,ఆమె ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ఆంగ్లం నైపుణ్యాలు పెంచాలని, తరగతి గదిని డిజిటలైజ్ చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల యొక్క ప్రవర్తనలను గమనించి, వారికి నైతిక విలువల పెంపు పట్ల అవగాహన కల్పించాలని, మార్గదర్శనం చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఉపయోగించి బోధన చేయాలని, ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వాడటం ద్వారా విద్యార్థుల యొక్క అభ్యసనము సులువు అవుతుందని ఆమె తెలిపారు. గత మూడు రోజులుగా స్కిల్ స్టార్ కు ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్నటువంటి శిక్షణలలో సుమారు 470 మంది ఉపాధ్యాయులు గణితము, ఆంగ్లము ,సాంఘిక శాస్త్రము, ఉర్దూ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, మండల స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కొనసాగుతోంది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జిల, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 15, ప్రజా జ్యోతి:**హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం తాను కలెక్టరేట్లోని తన చాంబర్లో మైనార్టీ గురుకుల పాఠశాలల అడ్మిషన్లకు సంబంధించిన ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. హన్మకొండ జిల్లాలో మొత్తం మూడు బాలుర గురుకుల పాఠశాలలు మరియు ఒక బాలికల గురుకుల పాఠశాల ఉన్నాయని పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి యం ఋ ఓ మురళీధర్ రెడ్డి, ఆర్ఎల్సీ శ్రీనివాస్ తనుగుల, గురుకుల ప్రిన్సిపాళ్లు సతీష్, నీరజ, మరియు శిరీష పాల్గొన్నారు.

# క్రికెట్ సెలెక్షన్స్ ప్రారంభించిన కుడా చైర్మన్ ఇనగాల

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 15, ప్రజా జ్యోతి:**గ్రామీణ జిల్లా క్రికెటర్లను వెలుగులోకి తెచ్చేందుకు జూన్ నెల మొదటి వారంలో జరిగే అండర్ 25 ఇంటర్ డిస్ట్రిక్ట్ లీగ్ లో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు ఎంపిక చేసే క్రమంలో నిర్వహిస్తున్న వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, జనగాం, ములుగు, మహబూబాద్ 6 జిల్లాల మధ్య జరిగే




ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక సందర్భంగా కరుణాపురం లోని వంగపల్లి క్రికెట్ మైదానంలో రెండు రోజులపాటు జరుగుతున్న క్రికెట్ సెలెక్షన్స్ ను గురువారం రోజు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని, అందరి అభినందనలు తెలిపారు. ఈ ఎంపికలకి సెలెక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ వ్యవహరించగా, సెలెక్టర్ కమిటీ మెంబెర్స్ అఫ్జల్ , పవన్, జిల్లా సంయుక్త కార్యదర్శి బస్వరాజు ఉపేందర్, ఉపాధ్యక్షుడు తోట రాము, కుమార్, కోచ్ గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


# మత్స్యగిరి స్వామి నాగవల్లి మహోత్సవం



**శాయంపేట మే 15 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి నాగవల్లి కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. స్వామివారికి విశ్వక్సేన ఆరాధన స్వస్తి పుణ్యా వచనము ద్వాదశ ఆరాధనలతో వివిధ రకాల పుష్పాలతో పుష్ప యాగాన్ని దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి యాగ్నీకులు వీరవల్లి వేణుగోపాలాచార్యులు వేదమంత్రాలు మధ్య నిర్వహించారు. మత్స్యగిరి స్వామి శ్రీదేవి భూదేవిల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి వేద పారాయణాలను చేసుకుంటూ దేవాలయం చుట్టూ 12 రకాల వాయిద్యాలతో 12సార్లు దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి పండిత సన్మానం చేసి పండిత సన్మానంతో శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు ముగిశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సైనా రెడ్డి కృపాకర్ రెడ్డి గట్ల భగవాన్ రెడ్డి శివరామకృష్ణ రెడ్డి మనీష్ రెడ్డి కందగట్ల కోటేశ్వరరావు సామల రవీందర్ కుసుమ శరత్ బాబు దిండిగాల వంశీ కాంబత్తుల ప్రకాష్ భాషని వెంకటేశ్వర్లు నామని శివ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# శివ శక్తుల సంక్షేమ సంఘం కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 15, ప్రజా జ్యోతి:** వరంగల్ ఉర్సుగుట్ట వద్ద నున్న నాని గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఓరుగల్లు శివశక్తుల సంక్షేమ సంఘం 'చౌదరి' బిరుదాంకిత కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివశక్తులు ఇరువురికీ శాలువాలతో సత్కరించారు. అనంతరం 'చౌదరి' బిరుదాంకితలకు అవార్డులను అందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ శివశక్తుల సంక్షేమ సంఘం అనేది తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఒక ప్రత్యేకమైన సామాజిక వ్యవస్థ అని.. ఈ వ్యవస్థలో వీరు దేవాలయాలకు లేదా ఇతర మతపరమైన కార్యక్రమాలకు ప్రత్యేకంగా అంకితం చేయబడిన వారుగా పరిగణిస్తారని, శివ శక్తుల సంక్షేమ సంఘం అనేది సంక్షేమం మరియు హక్కుల కోసం పని చేసే ఒక సంస్థలాగా విద్యా, ఆర్థిక మరియు సామాజిక సహాయం అందిస్తూ సామాజికంగా కూడా చాలా మందికి సాయాన్ని అందిస్తారని కొనియాడారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్



**శాయంపేట మే 15 ప్రజాజ్యోతి:** మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన రేణుకుంట్ల రవి సుగుణ కుమారుడు ప్రవీణ్ మౌనిక వివాహ మహోత్సవానికి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు కొమ్ముల విజయ్ కుమార్ నాని, రేణుకుంట్ల కుమార్, గోవిందు రమేష్, ప్రవీణ్, సారంగపాణి, కొమ్ముల సతీష్ కుమార్ ఉన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల ఫిట్ నెస్ పై అవగాహన సదస్సు

**- పాఠశాలలు, కళాశాలలు తెరుచుకునే లోపు బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండాలి**

**- ఇంచార్జి రవాణా శాఖాధికారి శోభన్ బాబు**



**వరంగల్ సిటీ, మే 15(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని రంగశాయిపేట విజ్ డం హై స్కూల్ లో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సుల ఫిట్ నెస్ పరీక్ష 2025 పై యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా ఇంఛార్జి రవాణా శాఖాధికారి శోభన్ బాబు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు తెరుచుకునే లోపు బస్సులకు ఫిట్ నెస్ చేయించుకొని ఉండాలని పేర్కొన్నారు. ఫిట్ నెస్ లేని బస్సులను రోడ్ల పై తిప్పరాదని, నిబంధనలను అతిక్రమిస్తే కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఫిట్ నెస్ కు వచ్చే ముందు బస్సుల కండిషన్ చెక్ చేసుకోవాలని సూచించారు. బస్సు డ్రైవర్ కు కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉన్న వాళ్ళనే తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడుప్సా (ట్రస్మా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి రామ్మూర్తి, రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు, ఎంట్సాపి బేగ్, రాధాకృష్ణ, ఆర్ రవి, కోడూరి అశోక్ కుమార్, సుధాకర్, రాజేందర్, సమ్మిరెడ్డి, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు రమేష్, పంచకం నర్సయ్య, మహమూద్ అలీ, ఆర్టీఏ సిబ్బంది శశికాంత్, రవి, సుమారు 100 మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# పశువులు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## గూడూరు సిఐ సూర్య ప్రకాష్

**మహబూబాబాద్ జిల్లా గూడూరు( ప్రజా జ్యోతి) 15.మే 2025:** మండలం రాబోవు బక్రీద్ పండగ సందర్భంగా గూడూరు మండలంలోని భూపతి పేట వద్ద పోలీసు చెక్పోస్టును గూడూరు పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గూడూరు సిఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఎవరైనా గోవులను అక్రమంగా తరలించిన అక్రమ రవాణా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడును అని గోవధ పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం నిషేదించారన్నారు .ఈ చట్టాన్ని అతిక్రమిస్తే ఆరు నెలలు జైలు శిక్ష వెయ్యి రూపాయల వరకు జరిమానా లేదా రెండు విధిస్తారు అని అన్నారు గోవుల కు పాల్పడిన అందుకు సహకరించిన చట్టరీత్యా శిక్ష హరువులు అన్నారు. అదేవిధంగా ఎవరైనా ద్విచక్ర వాహనాలు నడిపినపుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించవలెను త్రిబుల్ రైడింగ్ మరియు తాగి డ్రైవింగ్ చేసినాచో కేసులు బుక్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్ఐలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు ప్రజా జ్యోతి రిపోర్టర్, గూడూర్.




# ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

**భీమదేవరపల్లి మే 15 ప్రజాజ్యోతి :** కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన వేసవి శిక్షణ శిబిర ఘనంగా ముగిసింది. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి యం. సునీత రాణి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐఏయువైయస్ఏ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎస్పీ మాస్త్రో ఆధ్వర్యంలో విద్యార్థులకు ధృవపత్రాలు అందించారు. శిబిర నిర్వహణలో సేవలందించిన సంస్థకు అభినందన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ బాషా, వంశీ, సుష్మా, ముంజాల శ్రీకాంత్, నోముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి




**జనగామ (కొడకండ్ల) మే 15 (ప్రజాజ్యోతి) :** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం అని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి లు అన్నారు. గురువారం కొడకండ్ల మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో వారి అధ్యక్షతన నిర్వహించిన మండల సంస్థాగత సన్నాహక సమావేశంలో జనగామ జిల్లా అబ్జర్వర్లు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , లింగయ్య యాదవ్, పీసీసీ సభ్యులు డా, లక్ష్మీ నారాయణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే మా బలం. మీరు ఎక్కడ ఉన్నా, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా పార్టీ కోసం పనిచేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో మీ కృషివల్లనే ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని పార్టీ విజయానికి మిత్రులు, కార్యకర్తల శ్రమ అమూల్యం అని అన్నారు. మీకు నా పూర్తి మద్దతు ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీకి ఒక మూలస్తంభం అని, పార్టీ గ్రామ స్థాయిలో బలంగా ఉందని, మీ బలంతోనే నేడు పార్టీ చైతన్యం సాధిస్తోందని అన్నారు. మండల స్థాయిలో ప్రతి గ్రామానికి నాయకత్వం పెంచాలని, క్రమశిక్షణతో, ప్రజల సమస్యలపై స్పందనతో ముందుకు సాగితే పార్టీ మరింత బలోపేతం అవుతుందని , కార్యకర్తలకు ఉత్సాహం నింపారు. ఈ సమావేశంలో బ్లాక్, మండల అధ్యక్షులు, పలువురు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఈటల రాజేందర్ పై జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## డాక్టర్ కల్నాల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్



**పాలకుర్తి మే 15/ ప్రజా జ్యోతి/** ప్రజా శ్రేయస్సు కోసం జీవితాన్ని త్యాగం చేసిన రాష్ట్ర బిజెపి నాయకులు మల్కాజ్గిరి ఎంపీ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి సాధించిన ఈటల రాజేందర్ ముదిరాజ్ పై జగ్గారెడ్డి అనుచిత వాక్యాలు ఖండిస్తున్నామని గురువారం డాక్టర్ కాల్నాల్ మాచర్ల బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూజగ్గారెడ్డి దురహంకార బుద్ధిని మార్చుకోవాలి లేకుంటే తగిన బుద్ధి చెబుతామని, బహిరంగంగా ఈటల రాజేంద్రకు క్షమాపణ చెప్పాలని తెలిపారు. మరొకసారి దురాహంకరమైన మాటలు మాట్లాడితే రాష్ట్రవ్యాప్తంగా బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగిందని తెలిపారు.

## తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

**ఎల్కతుర్తి మే 15 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గురువారం రోజున గోదాంల వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇప్పటి వరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఎన్ని మిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయి, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలకు డబ్బులు జమా అవుతున్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇంకా ఎన్ని గన్నీ బ్యాగులు ఉన్నాయి. ఒక్కో గన్ని బ్యాగుకు ఎంత ధర పడుతుందనే వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.మండలంలోని వీరనారాయణపూర్ లో తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌందర్య, సుశీల ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ను ఎక్కడినుండి తీసుకు వస్తున్నారు, ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చయిందని, ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకే రేటు ప్రకారం చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ వచ్చాయని, ఆ దశకు వచ్చిన వాటిని బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేస్తున్నారా, ఈ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా మొదలుపెట్టని ఇండ్లను ఎప్పటినుండి ప్రారంభిస్తారని గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్దార్థ నాయక్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు అనంతరం ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్



టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు దాదాపుగా 150 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. రెండు వారాలలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించనున్నట్లు చెప్పారు.అదేవిధంగా వీరనారాయణపూర్ లో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసి ఆన్లైన్ అయిన ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు. వివిధ మహిళా వీవో గ్రూపుల ద్వారా లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.మిగతావి కూడా త్వరలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లైకార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు, డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మంద సుమన్ గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

## ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్

**గణపురం ప్రజాజ్యోతి మే 15:** ప్రభుత్వం ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరనిబీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ అన్నారు. పోలీసులు కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గ పర్యటనలో భాగంగా ముందస్తు అక్రమ అరెస్టులను మహేష్ ఖండించారు. మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వైద్యం ఆరోగ్యం ప్రజల కనీస అవసరాలను మరిచి ప్రపంచ అందగత్తెల పోటీలు నిర్వహించడానికి ఉన్న సమయం చదువుకునే




విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్స్ అకాల వానలతో చేతికొచ్చిన పంటలను కోల్పోతున్న రైతులను పరామర్శించడానికి సమయం ఉండాదాలని ఎద్దేవ చేశారు. సరస్వతి పుష్కరాలకు కోట్ల రూపాయల డబ్బుతో భక్తుల సౌకర్యాలకు పూర్తిస్థాయిలో నిర్మాణాలు కాకపోయినా ఆగమేఘాల మీద పుష్కరాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్తారని అన్నారు.

## మైనార్టీ గురుకుల అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్.. సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్, మే 15(ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం కలెక్టరేట్ లో మైనార్టీ గురుకుల పాఠశాలల అడ్మిషన్ల ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వరంగల్ జిల్లాలో మొత్తం మూడు బాలుర గురుకుల పాఠశాలలు, రెండు బాలికల గురుకుల పాఠశాలలు ఉన్నాయని పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎండబ్ల్యూ ఓ రమేశ్ తనుగుల, ఆర్ఎల్సీ శ్రీనివాస్ తనుగుల, గురుకుల ప్రిన్సిపల్స్ శ్రీపాల, బిక్షపతి, రాజు, కృష్ణకుమారి నీలిమ పాల్గొన్నారు.

## సంస్కృతి పేరుతో విదేశీయుల కాళ్ళు కడగడం సిగ్గుచేటు

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ తూర్పు మే 15 ప్రజాజ్యోతి:**ఇది తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి జరిగిన ఘోరమైన అవమానం సిగ్గుచేటు తెలంగాణ మహిళలతో ప్రపంచ అందగత్తెల పోటీదారుల కాళ్ళు కడిగించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం.కొండా సురేఖ, సీతక్క స్థానిక మంత్రులుగా ఉన్న ఓరుగల్లులో విదేశీ మహిళల కాళ్లు కడిగి తెలంగాణ పరువు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత టవల్స్‌తో వారి కాళ్ళు తుడిపించిన వైనం రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలు, చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు పుట్టిన నెల మా ఓరుగల్లు,కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళతో పాటు, దేశంలోని మహిళ లోకాన్ని ప్రపంచం ముందు అవమానపరిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టింది తెలంగాణ ఆడపడుచులతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం తూవ్వాలతో తుడిపించడం అవమానకరమైన దుర్మార్గమైన అత్యంత హేయమైన చర్య.. యావత్ తెలంగాణ మహిళా లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలి మహిళలను కోటీశ్వరులను చేస్తామని తమ కాళ్ళ మీద తాము నిలబడేలా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్లు కడిగించడం ద్వారా ఈ సమాజానికి ఏం సంకేతాలు ఇచ్చారు దీనిని యావత్తు సమాజం ఖండిస్తుంది.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

### చేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 15 (ప్రజాజ్యోతి) :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, కుర్చపల్లి గ్రామ పంచాయతీల్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత రిజిస్టర్ లను, ఓపీఎంఎస్ లో నమోదు చేసే ధాన్యం కొనుగోళ్లు, రైతుల వివరాలను, కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, బరువు కొలిచే విధానం, రికార్డుల నిర్వహణ, రశీదుల జారీ గురించి కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఓపీఎంఎస్ లో రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ఈ కేంద్రాల తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా నగర సంకీర్తన

### పురవీధుల్లో హనుమాన్ మాలదారుల ఊరేగింపు

### శ్రీరామ నామంతో మార్మోగిన గణపురం



**గణపురం ప్రజాజ్యోతి మే 15:** గణపురం మండల కేంద్రంలో గురువారం హనుమాన్ మాలాధారణ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నగర సంకీర్తన నిర్వహించారు. సాయి బాబా దేవాలయం నుండి అన్ని కుటిరాల హనుమాన్ మాల ధారణ భక్తులు ఊరేగింపుగా బయలుదేరారు. పురవీధుల గుండా నగర సంకీర్తన కొనసాగింది. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు శ్రీరామ నామాన్ని స్మరిస్తూ నగర సంకీర్తన కొనసాగించారు ఈ సందర్భంగా గ్రామస్థులు నగర సంకీర్తనకు ఘన స్వాగతం పలికారు. ఊరేగింపు కార్యక్రమం శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం వరకు కొనసాగింది.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు

- త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు
- పుష్కరాల లో పుణ్య స్నానం చేస్తే పుణ్యం లభిస్తుంది
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 15 (ప్రజాజ్యోతి):** గురువారం సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం విచ్చేసిన రాష్ట ముఖ్యమంత్రి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు. అనతరం 17 అడుగుల ఏక శిలా సరస్వతి మాతా విగ్రహాన్ని ఆవిష్కరించారు. సరస్వతి ఘాట్ ను ప్రజలకు అంకితం చేశారు. తదుపరి పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శుభానందదేవిని, ప్రౌఢ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనతరం సరస్వతి ఘాట్ లో పుష్కరాలపై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా హయంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో అయినా నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందిలని,మంథని నియోజకవర్గానికి పెద్ద చరిత్ర ఉన్నదని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆద్యుడు పివి నరసింహారావు మంథిని వాసి అన్నారు. ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ, తదుపరి శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. శ్రీపాద రావు సభను ఎంతో హుందాగా నడిపించారని తెలిపారు.రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టు బడులను పెట్టించడం, ప్రైవేట్ రంగంలో వేల కోట్ల పెట్టు బడులను తేవడం రాష్ట్రం అభివృద్ధిలో శ్రీధర్ బాబు కృషి చాలా గొప్పదని అన్నారు. మంథని నియోజక వర్గ అభివృద్ధికి.నిరంతరం కష్ట పడే శ్రీధర్ బాబును ప్రజలే కాపాడు కోవాలన్నారు. శ్రీధర్ బాబు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేయాలని మంత్రి కోరారని, కానీ100 కోట్లు కావాలని అడిగారు నేను 200.కోట్లు ఇస్తానని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.రాష్ట్రంలోనే కాళేశ్వరాన్ని గొప్పగా అభివృద్ధి చేయాడానికి వంద కాదు, రెండు వందల కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు.సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఇతర శాఖల అధికారులను అభినందించారు.





## సమత గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సతీమణి

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), మే 15 :** పెద్దపల్లి జిల్లా రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయాన్ని శుక్రవారం నాడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించారు. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం నగేష్ – ప్రమీల దంపతులు సమాజ సేవలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల కనుగొనంగా అందరూ జ్ఞానవంతులు కావాలన్న తలంపుతో సమతా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందికి జ్ఞానం పెంపొందించే విధంగా ముందుకు సాగడం గొప్ప విషయం అన్నారు. గ్రంథాలయానికి కావలసిన పుస్తకాలతోపాటు అవసరమైన సామాగ్రిని మక్కాన్సింగ్ సేవా సమితి ద్వారా సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రెండవ డివిజన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు గూడూరు లవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత, యూత్ అధ్యక్షులు ముచ్చకుర్తి రమేష్, జూల అవినాష్ ,ఆర్పి దాసరి స్వప్న, దెబ్బట హేమలత, లంక రాజేశ్వరి, ఆర్ లక్ష్మి, మరియమ్మ, జయ, భవాని,అనురాధ, ఈదునూరి ప్రమీల, షకీన తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా ఇసుక అక్రమ రవాణా దారుల బైండోవర్

### రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం,మే 15 ,ప్రజాజ్యోతి:** తొమ్మిది మంది ఇసుక అక్రమ రవాణా దారులను ముందస్తుగా కరీంనగర్ రూరల్ మండల తహసీల్దార్ రాజేష్ ముందు గురువారం బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రూరల్ ఏసిపిశుభంనగరలేఆదేశానుసారం నగునూర్,వల్లంపహాడ్,బొమ్మకల్,కరీంనగర్ తదితర ఏరియా లోని ఇసుక అక్రమ రవాణా దారులతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు,ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్,క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని గ్రామస్థులు,గతంలో కేసులు నమోదైన యజమానులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం,మే 15 ,ప్రజాజ్యోతి:** తీగలగుట్టపల్లికి చెందిన చట్టు కనకరాజు (50) అనే వ్యక్తి గురువారం ఇంట్లో తాగిన మైకంలో చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య భారతి,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చట్టు కనకరాజు తీగలగుట్టపల్లి నివాసం ఉంటూ జీవనోపాధి గురించి విదేశాలకు వెళ్లి అక్కడ పని చేస్తూంటాడు.గత ఆరు నెలల క్రితం చివరిసారిగా వేరే దేశం నుండి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు.గత కొంత కాలంగా మద్యానికి బానిసై రోజు త్రాగి వస్తూ భార్య, పిల్లలతో గొడవపడుతూ ఉండేవాడు.గురువారం సాయంత్రం మద్యం త్రాగి వచ్చి ఇంట్లో వాళ్ళతో గొడవపడి రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు,మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు,



## జగ్గారెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు



**ఇల్లందకుంట,మే15( ప్రజాజ్యోతి ):** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఇల్లందకుంట మండల బిజెపి నాయకులు జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని పట్టుకొని నీ కులం ఏంటని అడిగి కులాల మధ్య చిచ్చు పెట్టడానికి జగ్గారెడ్డి ప్రయత్నించారని మండిపడ్డారు.ఆ భాష కానీ ఆ విధానం కాని చూస్తే తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకుల విలువలు పోతున్నాయని అన్నారు.. ఇలాంటి సంస్కారం లేని నాయకులను సస్పెండ్ చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,కొత్త శ్రీనివాస్,కంకణాల సురేందర్ రెడ్డి,గురుకుంట్ల సాంబయ్య, ఎండి షఫీ ఖాన్,శీలం శ్రీనివాస్,కందాల రాజేందర్,గుత్తికొండ రాంబాబు,మట్ట పవన్ రెడ్డి, బక్కతట్ల రాజయ్య,ఉప్పు దుర్గన్న,మట్ట బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.